

# ANAKAPALLI DISTRICT POLICE

# NEWSPAPER CLIPPINGS DT.07.04.2023

ఈనాడు
epaper.eenadu.net

## విద్యార్థులపై దాడి అమానుషం

### ఎస్పీకి జనసేన నాయకుల ఫిర్యాదు

**అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే:** అనకాపల్లి పట్టణంలోని దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాలలో విద్యార్థులపై దాడి చేసిన పట్టణ ఎస్సై, అయిదుగురు దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన పార్టీ నాయకులు గురువారం ఎస్పీ గౌతమి సాలికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జనసేన అధికార ప్రతినిధి దూలంగోపి, మళ్ల శ్రీను, అప్పికొండ గణేష్ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలో కేవలం జనసేనకు అనుకూలంగా నినాదాలు చేశారనే నెపంతో మంత్రి హుకుం మేరకు విద్యార్థుల చొక్కా పట్టుకుని వారిపై అమానుషంగా దాడిచేయడం దారుణమన్నారు. విద్యార్థులపై దాడి చేసేలా ఆదేశాలు ఇచ్చిన మంత్రిపైనా కేసు నమోదు చేయాలని కోరారు.



జిల్లా ఎస్పీ గౌతమికి ఫిర్యాదు చేస్తున్న జనసేన నాయకులు

**లక్ష్మీదేవిపేట (అనకాపల్లి):** విద్యార్థులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం తగదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన విద్యార్థి సంఘ సమావేశంలో రమణ మాట్లాడారు. పోలీసులు అనుమతి లేకుండా కళాశాలలోకి చొచ్చుకు వెళ్లడం సిగ్గుచేటన్నారు. విద్యార్థులు పట్ల కఠినంగా వ్యవహరించిన ఎస్సైని తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్, సాయి, వెంకట్, తనూజ, హేమంత్ పాల్గొన్నారు.

Date : 07/04 ... SH
( VISAKHAPA

ABN ఆంధ్రజ్యోతి

## విద్యార్థులపై భౌతిక దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

▸▸ ఎస్పీకి జనసేన ప్రతినిధులు వినతి

**అనకాపల్లి రూరల్, ఏప్రిల్ 6:** పట్టణంలోని డీవీఎన్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులపై భౌతికదాడి చేసిన ఎస్ఐతో పాటు మిగిలిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని ఎస్పీని జనసేన నాయకుడు దూలం గోపీ గురువారం కోరారు. శంకరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గౌతమిశాలిని కలిసి అనకాపల్లి పట్టణంలోని విద్యార్థులపై ఎస్ఐ దివాకర్, కొందరు వైసీపీ నేతలు భౌతికదాడి చేసిన వ్యవహారాన్ని వారు వివరించారు. ఈ ఘటనపై విచారణ జరిపి దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మళ్ల శ్రీను, అప్పికొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

Date: 07/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 3

ABN ఆంధ్రజ్యోతి

# ఒక పార్టీకి అనుకూలంగా కావాలనే నినాదాలు

- జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పించే వేదిక వద్ద రాజకీయాలు సరికాదు
- మంత్రి గుడివాడ అమర్‌నాథ్



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

**అనకాపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి):** 'దేశ నేత దివంగత బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న వేదిక వద్ద రాజకీయాలు చేయడం సరికాదు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర ముఖ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉద్దేశపూర్వకంగానే ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా రెండు మూడుసార్లు నినాదాలు చేశారు. ఇది సరైనా విధానామేనా?" అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రశ్నించారు. గురువారం ఇక్కడ వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం డీవీఆర్ కళాశాల విద్యార్థిపై ఎస్‌ఐ దివాకర్ దాడి చేయడాన్ని విలేఖరులు ప్రస్తావించగా మంత్రి పైవిధంగా స్పందించారు. దాడి వీరభద్రరావు కుటుంబంలో తాను కూడా సభ్యుడినే అని, అది తమ సొంత కాలేజీ అని, అయితే దేశ నాయకులకు నివాళులర్పిస్తున్నప్పుడు నినాదాలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు ఈ ఘటనను సమర్థిస్తారా? లేదా? ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. నినాదాలు చేసిన విద్యార్థులపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించానని మంత్రి చెప్పారు. ఎస్‌ఐ తన విధుల్లో భాగంగానే విద్యార్థులను

Date: 07/04/2023, Edition: ANAKAPALLI (ANAKAPALLI DISTRICT), Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

# రాజకీయ రంగు పులమడం దారుణం: మంత్రి

**అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే:** క్రమశిక్షణారాహిత్యంగా వ్యవహరించిన విద్యార్థులపై చర్యలకు రాజకీయ రంగు పులమడం తగదని మంత్రి అమర్‌నాథ్ పేర్కొన్నారు. అనకాపల్లిలో బుధవారం జరిగిన జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాల విద్యార్థులపై పట్టణ ఎస్సై దివాకర్ దురుసుగా ప్రవర్తించారు. ఈ విషయంపై గురువారం విలేకరులు మంత్రిని ప్రశ్నించగా.. రాజకీయ పార్టీల సమావేశాల్లో ఏ నినాదాలైనా చేసుకోవచ్చన్నారు. జాతీయ నాయకుల జయంతిలో పార్టీ నినాదాలు చేయడం ఎంతవరకు భావ్యమని ప్రశ్నించారు. దీనిని జనసేన పార్టీ నాయకులు సమర్థిస్తారా అని ప్రశ్నించారు. క్రమశిక్షణారాహిత్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని చెబితే పోలీసులు వెళ్లారన్నారు. కౌన్సెలింగ్ ఇచ్చి వదిలేయమని చెప్పానని మంత్రి పేర్కొన్నారు. ఎస్సై దురుసుగా ప్రవర్తించారన్న అభియోగంలో నిజం లేదన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, తాము ఒకే పార్టీలో ఉండే కుటుంబ సభ్యులమని.. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవన్నారు.

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM RURAL )
PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# జనసేన పేరు జీర్ణించుకోలేకే దాడులు

▶▶ మంత్రి అమర్‌నాథ్‌పై నేతల ఆగ్రహం




జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న జనసేన నేతలు

**సిరిపురం, ఏప్రిల్ 6:** జనసేన పార్టీ పేరు వింటేనే పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ జీర్ణించుకోలేకపోతున్నారని ఆ పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పి.వి.శివప్రసాద్‌రెడ్డి అన్నారు. జనసేన నినాదాలు చేస్తేనే తట్టుకోలేక దాడి చేయించిన మంత్రి అమర్‌పై సుమోటోగా కేసు నమోదు చేయాలని కోరుతూ గురువారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో బుధవారం డా.బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిలో మంత్రి అమర్‌నాథ్‌తో పాటు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొనగా, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు జై జనసేన నినాదాలు చేశారని, దీంతో మంత్రి అమర్‌నాథ్, అతడి అనుచరులు, పోలీసులను పంపి విద్యార్థులపై దాడి చేయించారని ఆరోపించారు. దీనిపై అనకాపల్లి ఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు. యువతపై దాడులు ఆపకపోతే అమర్‌నాథ్ ఇంటి ముందు జై జనసేన నినాదాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుల నాగరాజు, శ్రవణ్ , త్రినాథ్, రవి, సురేష్ , యజ్ఞశ్రీ తదితరులు పాల్గొన్నారు.

Date: 07/04/2023, Edition: Visakhapatnam, Page: 13
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

## మంత్రి ఆదేశాలతోనే విద్యార్థులపై దాడి: పీలా

అనకాపల్లి, న్యూస్‌టుడే: దాడి వీరు నాయుడు కళాశాల విద్యార్థులను మంత్రి అమర్‌నాథ్ ఆదేశాలతోనే పోలీసులు కొట్టారని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీలా గోవిందసత్యనారాయణ ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మరో ఏడాదిలో వైకాపా పని అయిపోతుందన్నారు. అనవసరంగా పోలీసులు అతిగా వ్యవహరించి ఇబ్బందులు పడరాదని హితవు పలికారు. తెదేపాలో కష్టపడే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని క్లస్టర్ ఇన్‌ఛార్జి పోలారపు త్రినాథ్ నిరూపించారన్నారు. త్రినాథ్‌ను సత్కరించారు. నాయకులు మళ్ల సురేంద్ర, జోగినాయుడు, బొద్దపు ప్రసాద్, సబ్బవరపు గణేష్, దాడి జగన్, ఆకుల నానాజీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీలా

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM RURAL )
PageNo :

సాక్షి

## పది పరీక్ష కేంద్రాల్లో డీఎస్పీ తనిఖీ

**మాకవరపాలెం:** పదో తరగతి పరీక్ష కేంద్రాలను నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. స్థానిక ఉన్నత పాఠశాలతోపాటు తామరంలోని కృపాకమల్ స్కూల్లో కేంద్రాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉన్నందున గుంపులుగా ఎవరున్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్రాల్లోకి ఇతరులను అనుమతించొద్దని ఎస్‌ఐ రామకృష్ణారావుకు ఆదేశాలిచ్చారు. ఆయన వెంట ఎంఈవో నరేష్ ఉన్నారు.

**మాడుగుల రూరల్:** మండలంలో ఐదు పరీక్ష కేంద్రాల్లో గురువారం జరిగిన పరీక్షకు 734 మందికిగాను 727 మంది హాజరయ్యారని, ఏడుగురు విద్యార్థులు హాజరు కాలేదని ఎంఈవో బి. దేముడమ్మ తెలిపారు. కె.జె.పురం, తాటిపర్తి, ఒమ్మలి పరీక్ష కేంద్రాలను ప్రత్యేక స్క్వాడ్ విద్యా శాఖ రీజనల్ డైరెక్టర్ జ్యోతి కుమారి పరిశీలించారు.



**ఎంఈవో, ఎస్‌ఐతో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రవీణ్‌కుమార్**

Date: 07/04/2023, Edition: Anakapalle(Narsipatnam), Page: 9
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి

# టెన్త్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన డీఎస్పీ



పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను తెలుసుకుంటున్న డీఎస్పీ

**మాకవరపాలెం, ఏప్రిల్ 6 :** పదో తరగతి పరీక్ష కేంద్రాలను నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్‌కుమార్ గురువారం పరిశీలించారు. మాకవరపాలెం హైస్కూల్, మోంటిసోరీ హైస్కూల్, తామరం కృపాకమల్ హైస్కూల్‌లకు వెళ్లి పరీక్షల నిర్వహణ తీరుపై ఆరా తీశారు. అనంతరం ఎంఈవో నగేష్‌తో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎస్‌ఐ రామకృష్ణారావు ఉన్నారు.

Date: 07/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 9
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# గంజాయి కేసులో పరారైన వ్యక్తి అరెస్టు



సీఐ తాతారావు

దేవరాపల్లి : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గతేడాది జూన్ ఒకటో తేదీన నమోదైన గంజాయి కేసులో పరారైన నిందితుడిని గురువారం అరెస్టు చేసినట్టు సీఐ ఎస్. తాతారావు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం సాయంత్రం ఆయన వెల్లడించారు. శ్రీరాంపురం జంక్షన్ వద్ద 556 కేజీల గంజాయితో బొలెరో వాహనం, రెండు బైక్‌లను సీజ్ చేసి, ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. ఈ కేసులో నలుగురు పరారవగా, ఇటీవల ఒకరిని అరెస్టు చేశామని, తాజాగా ఐదో నిందితుడిగా ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం సోమాలి బొడ్డపుట్టకు చెందిన సీదిరి బాలకృష్ణను దేవరాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అదుపులోకి తీసుకున్నామని వివరించారు. చోడవరం కోర్టులో నిందితుడిని హాజరుపరచగా రిమాండ్ విధించారని తెలిపారు. ఇదే కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరిని కూడా త్వరలోనే పట్టుకుంటామన్నారు. కొన్ని నెలలుగా పరారీలో ఉన్న నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ డి.నాగేంద్ర, పోలీస్ సిబ్బందిని సీఐ అభినందించారు.

Date: 07/04/2023, Edition: Anakapalle(Anakapalle District),
Page: 8
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# సమస్యాత్మక ప్రదేశాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

**యలమంచిలి :** పట్టణంలో నేరాలు చోరీలను ఆరికట్టేందుకు పట్టణంలో సమస్యాత్మక ప్రదేశాల్లో నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తున్నామని పట్టణ ఎస్ఐ కె.పాపినాయుడు అన్నారు. గురువారం యలమంచిలి రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే రహదారిలో స్థానిక దుకాణ సముదాయం యజమానుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన సంచారం అధికంగా ఉండి ఆర్థిక లావాదేవీలు జరిగే కార్యాలయాలు, దుకాణ సముదాయాలు, బ్యాంకుల వద్ద సీసీ కెమెరాలను అమర్చడం వల్ల నేరస్తులను గుర్తించడం వీలవుతుందని తెలిపారు. దుకాణ నిర్వాహకులు ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని,



సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తున్న పట్టణ ఎస్ఐ పాపినాయుడు

చోరీ సంఘటనల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండడం మంచిదని అన్నారు. ప్రతి ఒక్కరూ దుకాణాల వద్ద అనుమానితులపై నిఘా పెట్టాలని సూచించారు. పట్టణంలో నేరాల అదుపునకు ప్రజలంతా పోలీసులకు సహకరించాలని కోరారు.

Date: 07/04/2023, Edition: Anakapalle(Payakaraopeta), Page: 9
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి

VV

# వీఆర్‌కు ఎస్ఐ దివాకర్

- అనకాపల్లిలో వివాదాస్పదంగా మారిన విద్యార్థులపై దాడి ఘటన
- ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ చర్యలు



-వార్త 7వ పేజీలో

ABN ఆంధ్రజ్యోతి

## వీఆర్‌కు అనకాపల్లి పట్టణ ఎస్ఐ దివాకర్

**అనకాపల్లి రూరల్, ఏప్రిల్ 6:** పట్టణ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జి.దివాకర్‌ను వీఆర్‌కు పంపుతూ గురువారం రాత్రి జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఉత్తర్వులు జారీ చేశారని అనకాపల్లి ఇన్‌చార్జి డీఎస్పీ మళ్ల మహేశ్వరరావు తెలిపారు. డీవీఎన్ కళాశాలలో విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించినట్టు తీవ్ర ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే... పట్టణంలోని నెహ్రూచౌక్ సమీపంలో బుధవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలకు మంత్రి అమర్‌నాథ్‌తోపాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ, తదితరులు హాజరయ్యారు. మంత్రి ప్రసంగిస్తుండగా సమీపంలోని డీవీఎన్ కళాశాలలో నుంచి ఒక విద్యార్థి 'జై జన సేన' అంటూ నినాదాలు చేశాడు. సదరు విద్యార్థిని మందలించాలని ఎస్ఐ దివాకర్‌ను మంత్రి అమర్ ఆదేశించారు. ఎస్ఐ కళాశాలలోకి వెళ్లి నినాదాలు చేశారంటూ కొంతమంది విద్యార్థులను దూషించడంతోపాటు దాడి చేశారని కళాశాల ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేశ్ పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే తమ అనుమతి లేకుండా కళాశాలలోకి ప్రవేశించి విద్యార్థులపై దాడి చేసిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వ్యవహారంపై ప్రాథమికంగా విచారణ జరిపిన పోలీసు ఉన్నతాధికారులు ఎస్ఐ దివాకర్‌ను వీఆర్‌కు పంపుతూ ఉత్తర్వులు జారీ చేశారు.

Date: 07/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

## వీఆర్‌లోకి అనకాపల్లి పట్టణ ఎస్సై

**అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే:** అనకాపల్లి పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్సై దివాకర్‌ను వీఆర్‌కు పంపుతున్నట్లు డీఎస్పీ మళ్ల మహేశ్వరరావు గురువారం తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో కంట్రోల్ రూంకి రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బుధవారం అనకాపల్లిలో మంత్రి అమర్‌నాథ్, కలెక్టర్ రవి బాబు తదితరులు ఓ కార్యక్రమంలో ఉండగా పక్కనే ఉన్న డిగ్రీ కళాశాల మేడ మీద ఉన్న విద్యార్థులు జై జనసేన అంటూ నినాదాలు చేశారు. ఈ విద్యార్థులపై ఎస్సై దివాకర్ దురుసుగా ప్రవర్తించారని ఫిర్యాదులు అందడంతో విచారణలో భాగంగా ఎస్సైను వీఆర్‌కు పంపుతూ ఉత్తర్వులు వెలువడ్డాయి. దివాకర్ అనకాపల్లి పట్టణ ఎస్సైగా ఆరునెలల క్రితమే నర్సీపట్నం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM RURAL ) PageNo :

సాక్షి

## వీఆర్‌కు అనకాపల్లి పట్టణ ఎస్ఐ

**అనకాపల్లిటౌన్ :** పట్టణ ఎస్ఐ దివాకర్‌ను ఇన్‌చార్జి డీఎస్పీ మళ్ల మహేష్ వీఆర్‌కు ఎటాచ్ చేశారు. వివరాలిలా ఉన్నాయి. స్థానిక డీవీఎన్ కళాశాలలో బుధవారం వీరంగం సృష్టించిన పట్టణ ఎస్ఐ దివాకర్‌పై డీఎస్పీ మళ్ల మహేష్‌కు దాడి విద్యాసంస్థల చైర్మన్ రత్నాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐని వీఆర్‌కు తరలించినట్లు డీఎస్పీ చెప్పారు.

Date: 07/04/2023, Edition: Anakapalle(Anakapalle District), Page: 8
Source : https://epaper.sakshi.com/

ఆంధ్రప్రభ

# పరారిలో గంజాయి ముద్దాయి అరెస్టు



దేవరాపల్లి, ఏప్రిల్ 7 (ప్రభ న్యూస్) : గంజాయి కేసులో 5వ ముద్దాయిగా ఉన్న సిదిరి బాలకృష్ణ (31)ను గురువారం దేవరాపల్లి పోలీసులు పట్టుకున్నారు. గతంలో 556 కేజీలు గంజాయితో శ్రీరాంపురం జంక్షన్ వద్ద బొలెరో రెండు బైకులతో ఇద్దరూ వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు సీఐ ఎస్.తాతారావు తెలిపారు. అప్పట్లో పరార్‌లో ఉన్న బాలకృష్ణను స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పట్టుకొని అరెస్టు చేసి చోడవరం కోర్టుకు తరలించామని సీఐ తెలిపారు.

Date: 07/04/2023, Edition: Visakhapatnam, Page: 2
Source : https://epaper.prabhanews.com/

ఈనాడు
epaper.eenadu.net

## చోరీల నివారణకు సీసీ కెమెరాలు

ఎలమంచిలి: చోరీలు నియంత్రించడానికి పట్టణంలోని కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై పాపినాయుడు చెప్పారు. ఎలమంచిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వీధిలో దస్తావేజు లేఖరుల కార్యాలయాల వద్ద వీటిని ఏర్పాటు చేయించారు.

Date : 07/04/2023
EditionName : ANDHRA
PRADESH( VISAKHAPATNAM
RURAL ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## 900 కేజీల రేషన్ బియ్యం పట్టివేత

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని బవులువాడ గ్రామంలో ఆటోలో రేషన్‌బియ్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గ్రామీణ పోలీస్‌స్టేషన్ ఎస్సై సీహెచ్. నర్సింగరావు తెలిపారు. అనకాపల్లికి చెందిన విశ్వేశ్వరరావు ఆటోలో 900 కేజీల రేషన్ బియ్యం తరలిస్తుండగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకుని అప్పగించారు. గురువారం కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై తెలిపారు.

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM RURAL ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## అవినీతిరహిత పాలనకు భాజపా చిరునామా




అచ్యుతాపురంలో మిఠాయిలు పంచుతున్న భాజపా నాయకులు

**అచ్యుతాపురం, న్యూస్‌టుడే:** దేశంలో అవినీతి రహిత పాలనకు భాజపా చిరునామా అని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రాజాన సన్యాసి నాయుడు అన్నారు. స్థానిక భాజపా కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సైనిక సెల్ కన్వీనర్ అగ్గాల హనుమంతరావు, కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంతిన భక్తసాయిరాం, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఇబ్రహీం బాషా పాల్గొన్నారు.

**అనకాపల్లి గ్రామీణం, మునగపాక, నక్కపల్లి:** మారేడిపూడిలో భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు జెండా ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంచారు. యువమోర్చా అధ్యక్షులు గేదెల స్వరూప్, జిల్లా కోకన్వీనర్ కోటంశెట్టి అప్పారావు పాల్గొన్నారు. నక్కపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, మునగపాక మండలం తిమ్మరాజుపేటలో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు బుద్ధ విశ్వనాథం, నాగులాపల్లిలో మండల కార్యదర్శి మళ్ల కాలేశ్వరరావు భాజపా జెండా ఎగురవేశారు.

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM RURAL ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## సర్పంచులతో సమాలోచనలు



ధర్మశ్రీని సత్కరిస్తున్న సర్పంచులు

**చోడవరం, న్యూస్‌టుడే:** వైకాపాలో దిద్దుబాటు చర్యలకు నేతలు శ్రీకారం చుడుతున్నారు. ఇంతకాలం క్యాడర్‌ను పట్టించుకోని ప్రజా ప్రతినిధులు వారిని చేరదీసి మాట్లాడటం మొదలుపెట్టారు. చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ స్థానిక సంస్థల ప్రతినిధులను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. ముందుగా సర్పంచులతో ఆయన మండలాల వారీగా ఆత్మీయ కలయిక పేరిట సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే రోలుగుంట, రావికమతం మండలాల సర్పంచులతో సమావేశమయ్యారు. గురువారం బుచ్చెయ్యపేట మండల సర్పంచులతో వడ్డాది కందిపూడిలో సమావేశమై మాట్లాడారు. శుక్రవారం చోడవరం మండలం సర్పంచులతో భేటీ కానున్నారు.

★ వైకాపా కిందిస్థాయి నాయకుల్లో అసంతృప్తి రాజుకుంటోంది. గ్రామాల్లో గ్రూపుల గోల చాపకింద నీరులా విస్తరిస్తూ వస్తోంది. సర్పంచులు గడపగడప కార్యక్రమానికి దూరంగా ఉంటున్నారు. ఏ గ్రామంలో గడపగడపకు కార్యక్రమం జరిగినా ఆ గ్రామానికి మండలంలోని సర్పంచులు అందరూ రావాలంటూ విప్ ధర్మశ్రీ స్వయంగా సమాచారమిచ్చినా మాకెందుకన్న ధోరణితో చాలామంది వెళ్లడం లేదు. తమ గ్రామాలకే పరిమితమవుతున్నారు. దీనికితోడు నాలుగు మండలాల జడ్పీటీసీ సభ్యులు నాయకత్వం అసంతృప్తిగానే ఉన్నారు. కొద్దికాలంగా చోడవరం జడ్పీటీసీ సభ్యురాలు మారిశెట్టి విజయ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. రోలుగుంట మండలానికి చెందిన సర్పంచులు కొందరు గొలుగొండలోని ఓ మామిడి తోటలో సమావేశమై పార్టీ నాయకత్వంపై ధిక్కార స్వరం వినిపించారు. పార్టీని నమ్ముకున్న సీనియర్ నాయకులకు ఏ మాత్రం గుర్తింపు లేదన్న భావనతో వారంతా ఒక్కటై చర్చించుకున్నట్లు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అసంతృప్తిగా ఉన్న వారితో ఏకాంతంగా చర్చిస్తూ, మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. కన్నంపాలెంలో ధర్మశ్రీ విలేకరులతో మాట్లాడుతూ అందర్నీ సమన్వయపరిచేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'పార్టీలో అలకలు సహజం. వాటిని గుర్తించి పరిష్కరించడమే నాయకుని లక్ష్యం. ఆ దిశగా సర్పంచులతో మాట్లాడుతున్నట్లు' ప్రకటించారు.

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM RURAL ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# మాకేంటి నమ్మకం..!

★ వాలంటీర్ల లాగా మాకేవి జీతాలు? ★ గృహ సారథుల అంతర్మథనం

ఈనాడు డిజిటల్, అనకాపల్లి




గృహసారథులకు ఇవ్వడానికి సిద్ధం చేసిన సర్వే సంచులు

ఎన్నికల ఏడాది దగ్గర పడుతున్న కొద్దీ అధికార పార్టీ వివిధ కార్యక్రమాల ద్వారా నిత్యం ప్రజల మధ్య ఉండేలా ప్రణాళిక వేసుకుంటోంది. తాజాగా 'మా నమ్మకం నువ్వే జగన్' పేరుతో ఇంటింటా తలుపుతట్టబోతున్నారు. దీనికోసం వాలంటీర్లతో పాటు ఇద్దరు గృహసారథులు, ముగ్గురు సచివాలయ కన్వీనర్లను రంగంలోకి దింపుతున్నారు. వీరిలో వాలంటీర్లకైతే ప్రభుత్వం జీతాలిస్తుంది.. కన్వీనర్లుగా ఎక్కువ మంది సర్పంచి, ఎంపీటీసీ, వార్డు సభ్యుల్లాంటి పదవులున్న వారే ఉన్నారు.. ఇక గృహసారథులకే ఎలాంటి గౌరవ వేతనం కానీ, పదవులుగానీ లేవు. మరి మేమెందుకు వాలంటీర్లు, కన్వీనర్లతో సమానంగా ఇంటింటికీ వెళ్లాలన్న ప్రశ్న కొంతమంది నుంచి వినిపిస్తోంది. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల దగ్గర తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. 'లేదు.. లేదు.. మీకు పార్టీలో గుర్తింపు ఉంటుంది.. భవిష్యత్తులో మీ గ్రామస్థాయిలో ఏదైనా పోస్టు నింపాలన్నా, పనులు వేయాలన్నా మీకే ప్రాధాన్యం ఇస్తామ'ని బుజ్జగించినట్లు తెలిసింది. 'ఇప్పుడు ఇలానే అంటారు.. అవసరం వచ్చినప్పుడు మాట మార్చరని నమ్మకం ఏంట'ని కొందరు అడుగుతున్నారు. గతంలో ఇలాంటి హామీలు ఎన్ని చూడలేదంటూ అయిష్టంగానే కొన్నిచోట్ల ఇంటింటా స్టిక్కర్ అతికించడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికీ చెప్పడానికే 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం చేపడుతున్నామని పార్టీ పెద్దలు చెబుతున్నారు.. ఓవైపు గడప గడపకు మన ప్రభుత్వం పేరుతో ఇదే చేస్తున్నా మరలా ఇంటింటికీ స్టిక్కర్లేంటి బాబోయ్ అని ఆ పార్టీ కార్యకర్తలే గుసగుసలాడుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుంటున్న వాలంటీర్లను నిన్నమొన్నటివరకు పార్టీ కార్యక్రమాలకు పరోక్షంగా ఉపయోగించుకునేవారు. ఈసారి ఏకంగా వైకాపా ప్రతినిధులను పరిచయం చేసే బాధ్యతను వారికే అప్పగించారు. 50 ఇళ్లకు ఇద్దరు చొప్పున గృహ సారథులను పార్టీ నియమించింది. వీరిని ఈ కొత్త ప్రచార కార్యక్రమంలో ఇంటింటికీ తీసుకువెళ్లాలి. వారితో పాటు సర్వే పూర్తయ్యే వరకు తిరగాలి. ఇలా శుక్రవారం నుంచి 20 రోజుల పాటు రోజుకు అయిదు నుంచి పది ఇళ్లు సందర్శించాల్సి ఉంటుంది. పథకాల గురించి చెప్పి గత ప్రభుత్వానికి, ఈ సర్కారుకు తేడాను వివరించాలి. దీనికోసం ఒక్కో ఇంటి దగ్గర 20 నిమిషాలకు పైగా గడపాల్సి ఉంటుంది. ఎంత పార్టీ సానుభూతిపరులైతే మాత్రం 20 రోజుల పాటు తాము చేస్తున్న పని మానుకుని సర్వే చేయాలంటే కష్టమేనన్న మాట వినిపిస్తోంది. ఒకట్రెండు రోజులు తిరిగి తర్వాత మమ అనిపించేద్దామన్న ధోరణితో ఉన్నారు. మొదటి రోజు నాలుగైదు ఇళ్లు తిరిగి ఫొటోలు తీసుకుని అందరూ జగన్‌కు మద్దతుగా ఉన్నారని చెప్పేస్తే సరిపోతుందనే భావనతో గృహసారథులున్నారు.

## ఎలాగో ఇంటింటికీ అంటించేయండి...

సర్వే సక్రమంగా సకాలంలో జరుగుతుందనే నమ్మకం తక్కువేనని పార్టీ వర్గాల్లోనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఉపాధి పనులు జరుగుతుండడంతో ఉదయాన్నే ఇళ్లకు వెళ్లినా లబ్ధిదారులు అందుబాటులో ఉండే అవకాశం లేదు. పిల్లలుంటే వారితో మాట్లాడి స్టిక్కర్ అంటించి వెళ్లిపోవాలి. మధ్యాహ్న వేళల్లో తీవ్రమైన ఎండలు, సాయంత్రం, రాత్రి వేళల్లో సర్వేకు వెళ్లాలి. ఆ సమయంలో మందుబాబుల హడావుడి ఉంటుందని భయపడుతున్నారు. పైగా ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితాలు పార్టీకి వ్యతిరేకంగా రావడంతో తెదేపా శ్రేణులు ఉత్సాహంతో ఉన్నాయి. ఈ సర్వేలో వాళ్ల ఇళ్లకు వెళ్లి ప్రశ్నలన్నీ అడిగి సమాధానాలు రాబట్టడం కష్టమేనంటున్నారు. 'అయితే ప్రభుత్వం ఇచ్చిన పథకం ఏదో ఒకటి ప్రతి ఇంటికీ అందుతుండడంతో అందరూ సర్కారుకు అనుకూలంగానే మాట్లాడతారు.. ఇబ్బంది ఏం ఉండద'ని పార్టీ నేతలంటున్నారు. పార్టీ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని ఇందులో పాల్గొన్నవారికి మంచి భవిష్యత్తు ఉంటుందని సమావేశాలు పెడుతూ కార్యకర్తలకు హితబోధ చేస్తున్నారు.

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM RURAL )
PageNo :

ఈనాడు
epaper.eenadu.net

## పథకాలు వివరించి పోస్టర్లు అంటిస్తాం

**ఇంటింటికీ వెళ్తామన్న మంత్రి అమర్**

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జగన్‌ను మరోసారి సీఎం చేయడమే లక్ష్యంగా 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని ఈనెల 7 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్లు మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. అనకాపల్లి వైకాపా కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు 6 లక్షల సైన్యంతో ఇంటింటికి వెళ్లి ఐదు ప్రశ్నలను వేసి వారి నుంచి సమాధానం రాబడతామన్నారు. తెదేపా, వైకాపా హయాంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తామన్నారు. ఇంటి యజమాని అంగీకారంతో జగనన్న మా భవిష్యత్ పోస్టర్‌ని ఇంటికి అంటిస్తామని తెలిపారు. శుక్రవారం అనకాపల్లి గుండాల కూడలి వద్ద ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. సమావేశంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, జీవీఎంసీ స్థాయీ సంఘ సభ్యురాలు జాజుల ప్రసన్నలక్ష్మి, రాష్ట్ర వైకాపా కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, మళ్ల బుల్లిబాబు, పలకా రవి, వేగి త్రినాథ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM RURAL )
PageNo :

epaper.eenadu.net

# సచివాలయ కన్వీనర్ల నియామకంపై అసంతృప్తి

## ఎమ్మెల్యే అనుకూల, వ్యతిరేక వర్గాల ఘర్షణ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సూచించారు. ఎస్.రాయవరం మండలం గోకులపాడులోని తులసీ కల్యాణ మండపంలో గురువారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు



ఎస్.రాయవరంలో నియోజకవర్గ వైకాపా నాయకుల ఘర్షణ

శిక్షణ కార్యక్రమం ఏర్పాటైంది. ఎమ్మెల్యే బాబూరావు మాట్లాడుతుండగా.. పాయకరావుపేట మండలానికి చెందిన వైకాపా నాయకులు కన్వీనర్ల నియామకంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జనసేన పార్టీకి చెందిన వారిని కన్వీనర్లుగా నియమించారని ఆరోపించారు. పేట ఐడీపీటీసీ సభ్యుడు సూరిబాబు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గూటూరు శ్రీను తదితరులు కల్యాణ మండపం బయటే ఉండిపోగా.. కొందరు నాయకులు వారికి సర్దిచెప్పి లోపలకు తీసుకువచ్చారు. శిక్షణ కార్యక్రమం ముగిసి బయటకు వచ్చిన తర్వాత పేట నియోజవర్గ ఎన్నికల పరిశీలకుడు చింతలపూడి వెంకట్రామయ్య కారు ఎదుట ఎమ్మెల్యే అనుకూల, వ్యతిరేక వర్గాలు దూషించుకుంటూ ఘర్షణకు దిగాయి. అక్కడే ఉన్న ఎస్సై ప్రసాదరావు ఇరువర్గాలను సముదాయించి అక్కడ్నుంచి పంపేశారు. మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణ నాయకులు రాజు, మాతా గురునాథరావు, పోలిశెట్టి పెదఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, దనిశెట్టి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM RURAL ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# నిర్వాసితుల సమస్యలు మేమే పరిష్కరిస్తాం: ప్రగడ

రాంబిల్లి: తమ పార్టీ అధికారంలోకి వచ్చాక నావికాస్థావరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని ఎలమంచిలి నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు చెప్పారు. నావికాస్థావరం ప్రాజెక్టులో ఉపాధి కోల్పోయిన తమకు ఇటీవల వరకు జీవనోపాధి ప్యాకేజీ ఇస్తామని చెప్పి మత్స్యకారులకే తప్ప మీకు లేదని అధికారులు అన్యాయం చేశారని గ్రామస్థులు నాగేశ్వరరావుకు వివరించారు. నేవీ ప్రధాన ద్వారం వద్ద ఆందోళన కొనసాగిస్తున్న కొప్పుగొండుపాలెం నిర్వాసితులను గురువారం ప్రగడ కలిసి సంఘీభావం తెలిపారు. నావికాస్థావరం ప్రాజెక్టులో 80శాతం పంట భూములు కోల్పోయిన కొప్పుగొండుపాలెం నిర్వాసితులను ప్రభావిత గ్రామంగా గుర్తించి ప్యాకేజీ తెదేపా ప్రభుత్వం ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు.



కొప్పుగొండుపాలెం నిర్వాసితులతో మాట్లాడుతున్న ప్రగడ నాగేశ్వరరావు

## ధర్నాను విరమించిన నిర్వాసితులు

అధికారులు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో కొప్పుగొండుపాలెం నిర్వాసితులు ధర్నా విరమించారు. ఆర్‌ఐ రవికుమార్ ధర్నా శిబిరం వద్దకు వచ్చి జిల్లా అధికారులు చెప్పిన వివరాలను తెలియజేశారు. సర్పంచి బద్ది హరిబాబు, కొందరు పెద్దలు అధికారుల విజ్ఞప్తి మేరకు ఆందోళన విరమిస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు. జీవనభృతి కోసం నిర్వాసితులు తలపెట్టిన ధర్నా సుమారు 158 రోజుల పాటు జరిగింది. అంతా ధర్నాను విరమించడంతో నావికాస్థావరం ప్రాజెక్టుకు ఏర్పడిన ఇబ్బందులు తొలగిపోయాయి.

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM RURAL ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

# పేట వైసీపీలో రగడ!

## కన్వీనర్ల నియామకంపై ఒక వర్గం నేతలు అసంతృప్తి

### ఏకపక్షంగా ఎంపిక చేశారంటూ ఆగ్రహం

- నియోజకవర్గ స్థాయి శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యేను నిలదీసిన నేతలు
- సమావేశం ముగిసిన తరువాత గొడవకు దిగిన ఇరువర్గాలు
- సర్దుబాటు చేసిన వైసీపీ మండల అధ్యక్షుడు

**ఎస్.రాయవరం, ఏప్రిల్ 6:** పాయకరావుపేట నియోజకవర్గంలో అధికార వైసీపీలో గ్రూపుల గోల ముదిరి పాకాన పడుతున్నది. నక్కపల్లిలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, సీనియర్ నేత వీసం రామకృష్ణ వర్గీయులు బాహాబాహీకి దిగి కొట్టుకున్న సంఘటన జరిగి రోజు గడవకముందే పాయకరావుపేట మండల నేతల మధ్య అగ్గి రాజుకుంది. ఎస్.రాయవరం మండలం గోకులపాడులో గురువారం నిర్వహించిన కన్వీనర్లు, గృహసారథుల నియోజకవర్గస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే వర్గానికి చెందిన పలువురు నాయకులు తమ అసంతృప్తి గళాన్ని బలంగా వినిపించారు. మండలంలో తమకు చెప్పకుండా కన్వీనర్లను ఏకపక్షంగా నియమించారని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షుడు, తదితర నాయకులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ (పరోక్షంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావును ఉద్దేశించి) సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. సమావేశం ముగిసి.. ఎమ్మెల్యే వెళ్లిపోయిన తరువాత ఇరువర్గాల వారు బయటకు వచ్చి మరోసారి గొడవపడ్డారు. ఇందుకు సంబంధించి వివరాలిలా వున్నాయి.

ఎస్.రాయవరం మండలం గోకులపాడు గ్రామంలోని ఒక కల్యాణ మండపంలో గురువారం పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సభకు అధ్యక్షత వహించిన వైసీపీ సీనియర్ నేత బొలిశెట్టి పెదఈశ్వరరావు ... మిగతా 8వ పేజీలో



సమావేశం ముగిసిన తరువాత గొడవ పడుతున్న చిక్కాల రామారావు మద్దతుదారుడు హరి (ఎడమ వైపు), బొలిశెట్టి బాబూరావు మద్దతుదారుడు అశోక్



కన్వీనర్ల నియామకంపై ఎమ్మెల్యే బాబూరావును ప్రశ్నిస్తున్న 'పేట' ఏఎంసీ వైస్‌చైర్మన్ గూటూరు శ్రీను

## బొలిశెట్టి, వీసం వర్గీయులు గైర్హాజరు

**ఎస్.రాయవరం, ఏప్రిల్ 6:** మండలంలోని గోకులపాడులో నిర్వహించిన కన్వీనర్లు గృహసారథుల శిక్షణా కార్యక్రమానికి ఎస్.రాయవరం, నక్కపల్లి మండలాలకు చెందిన ముఖ్యనాయకులు, వారి వర్గీయులు హాజరు కాలేదు. ఎస్.రాయవరం మండలానికి చెందిన వైసీపీ జిల్లాస్థాయి నేత బొలిశెట్టి గోవిందరావుకు, ఎమ్మెల్యే బాబూరావుకు మధ్య గతంలో పొరపొచ్చాలు ఏర్పడ్డాయి. ఇరువురూ బహిరంగంగానే విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకున్నారు. ఈ విషయం పార్టీ అధిష్ఠానం దృష్టికి రావడంతో ఇరువర్గాల వారిని తాడేపల్లికి పిలిపించి సఖ్యతగా వుండాలని సూచించారు. దీంతో ఎమ్మెల్యే బాబూరావుతో కలిసి పనిచేస్తానని గోవిందరావు ప్రకటించారు. మళ్లీ ఏమైందో తెలియదుగానీ గోకులపాడులో గురువారం నిర్వహించిన సమావేశానికి గోవిందరావుతోపాటు ఆయన వర్గానికి చెందిన ఎంపీపీ కోన లోవలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు కాకర దేవి, వైసీపీ మండల అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు, మెజారిటీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు హాజరు కాలేదు. అలాగే నక్కపల్లికి చెందిన కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణతోపాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు కూడా గోకులపాడు సమావేశానికి రాలేదు.

Date: 07/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 5
Source : https://epaper.andhrajyothy.com

ABN
ఆంధ్రజ్యోతి

# 'పేట' వైసీపీలో రగడ!

... 5వ పేజీ తరువాయి

వేదికపైకి ఎమ్మెల్యే బాబూరావుతోపాటు నాలుగు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులను, సీనియర్ నాయకులను ఆహ్వానిస్తున్నారు. ఈ దశలో ఎమ్మెల్యే వర్గీయులైన పాయకరావుపేటకు చెందిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, నాయకులు సత్తిబాబు, అశోక్ చక్రవర్తి తదితరులు లేచి, మండలంలో తమను సంప్రదించకుండా కన్వీనర్లను నియమించారని, పార్టీ కోసం కష్టపడిన వారిని కాకుండా వేరే వారిని ఎలా నియమించారని ప్రశ్నించారు. దీంతో ఎమ్మెల్యే బాబూరావు స్పందిస్తూ... అందరూ నిశ్శబ్దంగా కూర్చుంటే అని విషయాలు చెబుతానని అన్నారు. అయితే అసంతృప్తి వ్యక్తం చేసిన 'పేట నాయకులు సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. ఎమ్మెల్యే తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో ఎవరైతే బాగా కష్టపడి పనిచేస్తారో వారినే కన్వీనర్లు, గృహ సారథులుగా వుంచుతామని స్పష్టం చేశారు.. తరువాత మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు ప్రసంగించారు. ఈ సమయంలో 'పేట నాయకులు తిరిగి లోపలికి వచ్చి కూర్చున్నారు. కొద్దిసేపటి తరువాత సమావేశం ముగియడంతో ఎమ్మెల్యే బాబురావు అక్కడి నుంచి బయలుదేరి వెళ్లిపోయారు. నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, వైసీపీ 'పేట మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ గూటూరు శ్రీను, అద్దేపల్లి నూకినాయుడు సమావేశం మందిరం నుంచి బయటకు వచ్చారు. పాయకరావుపేట మండలంలో కన్వీనర్ల నియామకం గురించి పార్టీ మండల అధ్యక్షుడు బాబూరావు, ఎన్నికల పరిశీలకుడు చింతలపూడి వెంకటరామయ్య వద్ద ప్రస్తావించారు. కన్వీనర్లను నియమించే విషయంలో తమను సంప్రదించలేదని, చిక్కాల రామారావు ఏకపక్షంగా తన వర్గీయులను నియమించుకున్నారని బాబూరావు ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో చిక్కాల రామారావు వర్గానికి చెందిన హరి, ధనిశెట్టి బాబూరావు మద్దతుదారుడైన అశోక్ చక్రవర్తి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణ పడ్డారు. పరిస్థితి ముదురుతుండడంతో ధనిశెట్టి బాబూరావు జోక్యం చేసుకుని ఇద్దరికీ సర్దిచెప్పారు.

Date: 07/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

కశింకోట: బయ్యవరం–నరసింగబిల్లి రైల్వే స్టేషన్ల మధ్య రైలు నుంచి జారి పడి గాయపడి ప్రయాణికుడు మృతి చెందాడు. తుని రైల్వే ఎస్ఐ షేక్ అబ్దుల్ మారూఫ్ అందించిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా కనపాక గ్రామానికి చెందిన కోరాడ అచ్యుతరావు (51) తమ సహచరులతో కలిసి హైదరాబాద్‌కు టైల్స్ అమర్చే పనిని చేయడానికి ముంబై వైపు వెళుతున్న ఎల్‌టీడీ ఎక్స్‌ప్రెస్ రైలులో వెళుతూ మార్గమధ్యలో ఇక్కడ జారి కిందపడి గాయపడ్డాడు. కొన ఊపిరితో ఉండగా 108 వాహనంలో అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం జరిపించి బంధువులకు అప్పగించారు. ముందుగా మృతుని వివరాలు తెలియకపోవడంతో దర్యాప్తు చేయగా వివరాలు వెల్లడయ్యాయని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేశామన్నారు.



**రైలు నుంచి జారి పడి మృతి చెందిన కోరాడ అచ్యుతరావు**

ABN ఆంధ్రజ్యోతి

# 'ఫార్మాసిటీలో ప్రమాదాలపై విచారణ జరిపించాలి'

**తుమ్మపాల, మార్చి ఏప్రిల్ 6:** సెజ్, ఫార్మాసిటీలో తరచూ జరుగుతున్న ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు రాజాన దొరబాబు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కంపెనీ యాజమాన్యాలతో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కుమ్మక్కై భద్రతా ప్రమాణాలపై తనిఖీలు అటకెక్కించారని ఆరోపించారు.

Date: 07/04/2023, Edition: ANAKAPALLI(ANAKAPALLI DISTRICT), Page: 8
Source : https://epaper.andhrajyothy.com

epaper.eenadu.net

# 'పది' పరీక్ష కేంద్రాల్లో ప్రత్యేక బృందాల తనిఖీ

**కోటవురట్ల, న్యూస్‌టుడే:** కోటవురట్లలో ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రాలను గురువారం తనిఖీ బృందం సందర్శించింది. హిందీ పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.

**ఎలమంచిలి, న్యూస్‌టుడే:** పట్టణంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద గురువారం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు ఏర్పడకుండా నలుగురు చొప్పున పోలీసులను ఏర్పాటు చేశారు. పట్టణ ఎస్సై పాపినాయుడు స్వయంగా విద్యార్థులను తనిఖీ చేసి లోపలికి పంపించారు. ఎవరూ సెల్‌ఫోన్లు లోపలికి తీసుకెళ్లకుండా నిఘా పెట్టారు.

epaper.eenadu.net

**దర్పణం**



## అడ్డగోలు ప్రయాణం

పాయకరావుపేట కనోసా స్కూలు సమీపంలో ట్రాక్టర్లు, ఇతర ద్విచక్ర వాహనాలు జాతీయ రహదారి డివైడర్‌పై నుంచి రోడ్డు దాటుతున్నాయి. ఈ అడ్డగోలు ప్రయాణం కారణంగా గతంలో ఇక్కడ ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. దీనిపై పాయకరావుపేట సీఐ అప్పలరాజు మాట్లాడుతూ డివైడర్‌పై నుంచి రాకపోకలు సాగించకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

– పాయకరావుపేట, న్యూస్‌టుడే

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH

epaper.eenadu.net

## 'న్యాయవాదులపై దాడులు సరికాదు'

**అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే:** దిల్లీలో న్యాయవాది హత్యను నిరసిస్తూ, న్యాయవాదులకు పరిరక్షణ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని కోరుతూ అనకాపల్లిలో న్యాయవాదులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక కోర్టు సముదాయం వద్ద గురువారం నిర్వహించిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ న్యాయం కోసం కృషి చేసేవారిపై దాడులు సరికాదన్నారు. న్యాయవాది హత్యకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కె.పి.రమణయ్య, శ్రీనివాస్, గోవింద్, సాయిరాం, రామారావు సురేష్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



అనకాపల్లిలోని కోర్టు భవనం వద్ద న్యాయవాదుల నిరసన

**ఎలమంచిలి, న్యూస్‌టుడే:** న్యూదిల్లీలో న్యాయవాదిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎలమంచిలి బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.శ్రీనివాసపట్నాయక్, కానిశెట్టి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎలమంచిలి కోర్టులో న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించారు. కోర్టు సమీపంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బాలం రమణమూర్తి, రాజాన గోవింద్, భవానీ శంకర్, శాస్త్రి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM RURAL ) PageNo :

సాక్షి

# న్యాయవాదులకు రక్షణ కల్పించాలి



న్యాయ సముదాయం ముందు న్యాయవాదుల నిరసన

**అనకాపల్లిటౌన్ :** న్యాయవాదులకు రక్షణ కల్పించేలా పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఇటీవల ఢిల్లీలో న్యాయవాదిపై జరిగిన హత్యను ఖండిస్తూ గురువారం న్యాయ సముదాయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయం కోసం కృషి చేసేవారిపై దాడులు సరికాదన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి దివాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిరాం, న్యాయవాదులు కె.వి.రమణయ్య, శ్రీనివాస్, గోవింద్, రామారావు, సురేష్ పాల్గొన్నారు.

సాక్షి

# 14 నుంచి సీపీఐ పాదయాత్ర

**రావికమతం:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి ఇంటింటికీ పాదయాత్ర కార్యక్రమం చేపడుతున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ తెలిపారు. మండల కార్యదర్శి జి.జోగిరాజు ఆధ్వర్యంలో జి.చీడిపల్లిలో గురువారం పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల కమిటీ సభ్యుడు జోగారావు పాల్గొన్నారు.

Date: 07/04/2023, Edition: Anakapalle (Narsipatnam), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలి

**అచ్యుతాపురం(అనకాపల్లి):** ఈ నెల 9న అనకాపల్లిలో నిర్వహించే హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అచ్యుతాపురం మండలంలోని హరిపాలెంలో ప్రచారం నిర్వహించారు. వినాయకుని గుడి వద్ద జరిగిన కార్యక్రమంలో శోభాయాత్రను సమరసతా సేవా ఫౌండేషన్ సబ్ డివిజన్ కన్వీనర్ బి.వి రమణ వివరించారు.

Date: 07/04/2023, Edition: Anakapalle (Payakaraopeta), Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# ఎంపీపీపై దాడిచేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న ఎంపీటీసీలు

నక్కపల్లి: దళిత మహిళ మండల ప్రథమ పౌరురాలైన నక్కపల్లి ఎంపీపీ ఏనుగుపల్లి రత్నంపై దాడిచేసిన వారిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, ఎంపీటీసీ సభ్యులు ఆకేటి గోవిందరావు, గంటా తిరుపతిరావు, గొర్లగోవిందు, కొల్నాటి బుజ్జి తదితరులు డిమాండ్ చేశారు. గురువారం వారు ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసారు. నిందితులపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

Date: 07/04/2023, Edition: Anakapalle(Payakaraopeta), Page: 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## ■ పైపులైను ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దు

నక్కపల్లి, న్యూస్‌టుడే: హెటిరో పరిశ్రమ కొత్త పైపులైను ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని కోరుతూ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌కు మత్స్యకారులు గురువారం వినతిపత్రం అందజేశారు. దీనిపై గ్రామసభలో చర్చించవద్దని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో స్వామి, తాతీలు, సోమేష్, వీర్రాజు ఉన్నారు.

Date : 07/04/2023
EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM RURAL ) PageNo :

సాక్షి

# చైన్ స్నాచర్ల కోసం గాలింపు

## ముంబైకి వెళ్లిన క్రైం పోలీసులు

**సీతమ్మధార:** నగరంలో గత మంగళవారం ఉదయం కలకలం రేపిన చైన్ స్నాచర్ల కోసం క్రైం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ముంబై, చెన్నైల్లో నిందితులు ఉన్నట్లు సమాచారం మేరకు నగరం నుంచి క్రైం సీఐ దుర్గాప్రసాద్ సారథ్యంలో ఇద్దరు ఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు రెండు బృందాలుగా గురువారం ఉదయం అక్కడికి వెళ్లినట్లు సమాచారం. దొంగతనం జరిగిన ముందు రోజు త్రీటౌన్ పరిధిలోని ఒక చిన్న హోటల్‌లో దిగిన దుండగులు, మంగళవారం ఉదయం 5.30 గంటల సమయంలో ఏపీ39 ఎల్‌వీ 3174, టీవీఎస్ అపాచీ బైక్‌ను దొంగిలించారు. దానిపై నగరంలో తిరుగుతూ 6.30 గంటల సమయంలో అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్డులో వాకింగ్ చేస్తున్న మహిళ మెడలో మూడున్నర తులాల బంగారు పుస్తుల తాడును తెంపుకుని జ్ఞానాపురం వైపు వెళ్లిపోయారు. అక్కడ ఒక మహిళ మెడలో బంగారు గొలుసు తెంపుకుపోయే ప్రయత్నం విఫలమవడంతో సౌత్‌జైల్ రోడ్డు వైపు వెళ్లిపోయారు. టూటౌన్ పరిధి భీమ్‌నగర్ వద్ద ఒక మహిళ మెడలో ఒకటిన్నర తులం బంగారు చైన్ తెంపుకుని పరారయ్యారు. ఈ ఘటనలపై నగర పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు నగర క్రైం డీసీపీ గంధం నాగన్న సూచనలతో దర్యాప్తు చేపట్టారు. దుండగులు బస చేసిన హోటల్‌లో నిందితులు ఇచ్చిన ఆధార్ కార్డు నకిలీదిగా గుర్తించారు. వారిచ్చిన ఫోన్ నంబర్ ద్వారా చైన్ స్నాచర్లు మహారాష్ట్ర, ముంబై నగరం తానేలో ఉన్నట్లుగా గుర్తించి పోలీసులు అక్కడకు చేరుకుని గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిసింది. చెన్నైలో కూడా గాలింపు చేపడుతున్నట్లు సమాచారం. మరి కొద్ది రోజుల్లో నిందితులను పట్టుకునే అవకాశం ఉంది.

[ ]

సాక్షి

# 57 మంది ఐఏఎస్‌ల బదిలీ

### ఎనిమిది జిల్లాల కలెక్టర్లకు స్థానభ్రంశం

**సాక్షి, అమరావతి:** రాష్ట్రంలో 57 మంది ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది జిల్లాల కలెక్టర్లకు స్థానభ్రంశం కల్పించింది. పలు జిల్లాల జాయింట్ కలెక్టర్లను బదిలీ చేసింది. ఈ మేరకు గురువారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.




2లో

Date: 07/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam Main), Page: 1
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# 57 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ

## ఎనిమిది జిల్లాల కలెక్టర్లకు స్థానభ్రంశం

| పేరు | ప్రస్తుత స్థానం | బదిలీ అయిన స్థానం |
|---|---|---|
| 1. జి.అనంతరాము | ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కార్మిక శాఖ | ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మైనార్టీ సంక్షేమ శాఖ |
| 2. ఆర్‌పీ సిసోడియా | -- | ఏపీ మానవవనరుల అభివృద్ధి సంస్థ, డీజీ |
| 3. బి.శ్రీధర్ | ఎండీ, జెన్‌కో | సభ్య కార్యదర్శి, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి |
| 4. సౌరబ్ గౌర్ | కార్యదర్శి, ఐటీఈసీ | రెసిడెంట్ కమిషనర్, ఏపీ భవన్, ఢిల్లీ |
| 5. కోన శశిధర్ | కమిషనర్, పంచాయతీ రాజ్ | కార్యదర్శి, ఐటీఈసీ |
| 6. కె.హర్షవర్ధన్ | డైరెక్టర్, సాంఘిక్ష సంక్షేమ శాఖ | కార్యదర్శి, ఏపీ ఎస్సీ కమిషన్ |
| 7. ఎంవీ శేషగిరిబాబు | కమిషనర్, ఇంటర్మీడియట్ విద్య | కమిషనర్, కార్మిక శాఖ |
| 8. హరిజవహర్‌లాల్ | కమిషనర్, దేవదాయ శాఖ | కార్యదర్శి, కార్మిక శాఖ |
| 9. ప్రవీణ్‌కుమార్ | కమిషనర్, పురపాలక శాఖ | ఎండీ, ఏపీఐఐసీ |
| 10. ఎస్.సత్యనారాయణ | ఎండీ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ | కమిషనర్, దేవదాయశాఖ |
| 11. పి.బసంతకుమార్ | కలెక్టర్, శ్రీసత్యసాయి జిల్లా | ఎండీ, ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ |
| 12. ఎ.సూర్యకుమారి | కలెక్టర్, విజయనగరం జిల్లా | కమిషనర్, పంచాయతీరాజ్ |
| 13. పి.కోటేశ్వరరావు | కలెక్టర్, కర్నూలు జిల్లా | కమిషనర్, పురపాలక శాఖ |
| 14. కేవీఎన్ చక్రధర్‌బాబు | కలెక్టర్, నెల్లూరు జిల్లా | ఎండీ, ఏపీ జెన్‌కో |
| 15. ఎం.హరినారాయణ్ | కలెక్టర్, చిత్తూరు జిల్లా | కలెక్టర్, నెల్లూరు జిల్లా |
| 16. ఎస్.నాగలక్ష్మి | కలెక్టర్, అనంతపురం జిల్లా | కలెక్టర్, విజయనగరం జిల్లా |
| 17. ఎస్.ప్రభాకర్‌రెడ్డి | - | సంయుక్త కార్యదర్శి, సీసీఎల్ఏ |
| 18. ఎస్.షన్‌మోహన్ | డైరెక్టర్, గ్రామ వార్డు సచివాలయాలు | కలెక్టర్, చిత్తూరు జిల్లా |
| 19. ఎస్.సృజన | డైరెక్టర్, పరిశ్రమల శాఖ | కలెక్టర్, కర్నూలు జిల్లా |
| 20. విజయకృష్ణన్ | కలెక్టర్, బాపట్ల | డైరెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ |
| 21. రంజిత్‌బాషా | కలెక్టర్, కృష్ణా | కలెక్టర్, బాపట్ల |
| 22. పి.రాజాబాబు | కమిషనర్, జీవీఎంసీ | కలెక్టర్, కృష్ణా జిల్లా |
| 23. జి.క్రిస్టి కిషోర్‌కుమార్ | డైరెక్టర్, మైనార్టీ సంక్షేమ శాఖ | జీఏడీలో రిపోర్టు చేయాలి |
| 24. పి.అరుణ్‌బాబు | జేసీ, ఏలూరు జిల్లా | కలెక్టర్, శ్రీసత్యసాయి జిల్లా |
| 25. ఎం.గౌతమి | సీఈవో, ఈఎంసీ, తిరుపతి | కలెక్టర్, అనంతపురం జిల్లా |
| 26. డి.లావణ్యవేణి | డైరెక్టర్, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ | జేసీ, ఏలూరు జిల్లా |
| 27. ఎం.విజయసునీత | డైరెక్టర్, పౌర సరఫరాల శాఖ | డైరెక్టర్, మహిళా శిశు సంక్షేమ శాఖ |
| 28. ఎ.సిరి | డైరెక్టర్, మహిళా శిశుసంక్షేమ శాఖ | జేసీ, పార్వతీపురం మన్యం జిల్లా |
| 29. జె.వెంకట మురళి | జేసీ, ప.గోదావరి జిల్లా | డైరెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ |
| 30. ఎస్.రామసుందర్‌రెడ్డి | జేసీ, కర్నూలు జిల్లా | జేసీ, ప.గోదావరి జిల్లా |
| 31. సీఎం సాయికాంత్ వర్మ | జేసీ, వైఎస్సార్ జిల్లా | కమిషనర్, జీవీఎంసీ |
| 32. తమీమ్ హన్సారియా | జేసీ, అన్నమయ్య జిల్లా | జీఏడీలో రిపోర్టు చేయాలి |
| 33. చామకూరి శ్రీధర్ | సంయుక్త కార్యదర్శి, సీసీఎల్ఏ | జేసీ, ప్రకాశం జిల్లా |
| 34. ఎస్.వెంకటేశ్వర్ | జేసీ, చిత్తూరు | కమిషనర్, ఏపీ వైద్య విధాన పరిషత్ |
| 35. వి.వినోద్‌కుమార్ | కమిషనర్, ఏపీ వైద్య విధాన పరిషత్ | ఎండీ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ |
| 36. బి.నవ్య | పీవో, ఐటీడీఏ, సీతంపేట | డైరెక్టర్, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనీ |
| 37. పి.సంపత్‌కుమార్ | ఎండీ, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ | జేసీ, ఎన్టీఆర్ జిల్లా |
| 38. జి.గణేష్‌కుమార్ | సంయుక్త కార్యదర్శి, సీసీఎల్ఏ | జేసీ, వైఎస్సార్ జిల్లా |
| 39. ఒ.ఆనంద్ | జేసీ, పార్వతీపురం మన్యం జిల్లా | జాయింట్ కమిషనర్, వాణిజ్య పన్నుల శాఖ, విశాఖపట్నం. |
| 40. మహేష్‌కుమార్ రావిరాల | అదనపు కమిషనర్, పంచాయతీ రాజ్ | కమిషనర్, కాకినాడ కార్పొరేషన్ |
| 41. గోపాలకృష్ణ రోణంకి | పీవో, ఐటీడీఏ, పాడేరు | అడిషనల్ డైరెక్టర్, సర్వే సెటిల్‌మెంట్స్ |
| 42. అనుపమ అంజలి | కమిషనర్, తిరుపతి కార్పొరేషన్ | జీఏడీలో రిపోర్టు చేయాలి |
| 43. నారాపరెడ్డి మౌర్య | -- | కమిషనర్, తిరుపతి కార్పొరేషన్ |
| 44. కల్పనాకుమారి | -- | పీవో, ఐటీడీఏ, సీతంపేట |
| 45. బి.శ్రీనివాసరావు | అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎస్ఎస్ఏ | స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎస్ఎస్ఏ |
| 46. కె.వెట్రి సెల్వి | స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎస్ఎస్ఏ | జీఏడీలో రిపోర్టు చేయాలి |
| 47. అమిలినేని భార్గవ్ తేజ | కమిషనర్, కర్నూలు కార్పొరేషన్, | అదనపు డైరెక్టర్, పంచాయతీ రాజ్ శాఖ |
| 48. హిమాంశు కౌశిక్ | అదనపు కమిషనర్, ఏపీ భవన్ | జేసీ, అన్నమయ్య జిల్లా |
| 49. వృథ్విత్తేజ్ ఇమ్మడి | ఉప కార్యదర్శి, ఇంధన శాఖ | సీఎండీ, ఏపీఈపీడీసీఎల్ |
| 50. ఎం.జాహ్నవి | డైరెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ | జేసీ, అనకాపల్లి |
| 51. శ్రీవాస్ నుపుర్ అజేయ్‌కుమార్ | జేసీ, ఎన్టీఆర్ జిల్లా | సంయుక్త కార్యదర్శి, సీసీఎల్ఏ |
| 52. వి.అభిషేక్ | సబ్ కలెక్టర్, పాడేరు | పీవో, ఐటీడీఏ, పాడేరు |
| 53. వికాశ్ మర్మత్ | అదనపు డైరెక్టర్,గ్రామ, వార్డు సచివాలయాలు | జేసీ, కర్నూలు జిల్లా |
| 54. పి.శ్రీనివాసులు | అదనపు డైరెక్టర్, సర్వే సెటిల్‌మెంట్స్ | జేసీ, చిత్తూరు జిల్లా |
| 55. ఎం.అభిషిక్త్ కిశోర్ | జేసీ, ప్రకాశం జిల్లా | ఉప కార్యదర్శి, ఆర్థిక శాఖ |
| 56. ఎస్.సురేష్‌కుమార్ | కమిషనర్, పాఠశాల విద్య | కమిషనర్, పాఠశాల విద్య, కమిషనర్ ఇంటర్మీడియట్ విద్య (అదనపు బాధ్యతలు) |
| 57. జి.వీరపాండ్యన్ | ఎండీ, పౌర సరఫరాల సంస్థ | ఎండీ, పౌరసరఫరాల సంస్థ, డైరెక్టర్, పౌర సరఫరాల శాఖ (అదనపు బాధ్యతలు) |

Date: 07/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam Main), Page: 2
Source : https://epaper.sakshi.com/

సాక్షి

Date: 07/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam Main), Page: 2
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# వాకపల్లి అత్యాచార కేసు కొట్టివేత

- విచారణాధికారి వైఫల్యం వల్ల కేసును కొట్టివేస్తున్నట్లు కోర్టు తీర్పు
- బాధితులకు నష్టపరిహారం అందించాలని ఆదేశం
- విచారణాధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సిఫార్సు



వాకపల్లి గ్రామం

సాక్షి, పాడేరు(అల్లూరి సీతారామరాజు జిల్లా) /విశాఖ లీగల్: వాకపల్లి గిరిజన మహిళలపై అత్యాచారం కేసులో గురువారం తీర్పు వెలువడింది. విచారణ అధికారుల వైఫల్యం కారణంగా ఈ కేసును కొట్టివేస్తున్నట్లు విశాఖలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు జడ్జి ఎల్.శ్రీధర్ ప్రకటించారు. బాధితులకు నష్టపరిహారం ఇచ్చేందుకు విశాఖ జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విచారణాధికారి శివానందరెడ్డి సరిగ్గా విచారణ చేయనందున శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి సిఫార్సు చేశారు. వివరాలు.. 2007 ఆగస్టు 20వ తేదీన అప్పటి విశాఖ జిల్లాలోని వాకపల్లిలో 11 మంది గిరిజన మహిళలు తమపై ప్రత్యేక పోలీస్ దళం(గ్రేహౌండ్స్) సిబ్బంది సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంఘాలు ఉద్యమించాయి. అప్పటి ప్రభుత్వం 21 మంది పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది. బి.ఆనందరావును విచారణాధికారిగా నియమించగా కొంతకాలానికి ఆయన మరణించారు. ఆ తర్వాత శివానందరెడ్డి విచారణాధికారిగా వ్యవహరించారు. మొత్తం 13 మందిని నిందితులుగా గుర్తించారు. ప్రాసిక్యూషన్ 38 మంది సాక్షులను విచారించింది. సుదీర్ఘ విచారణ తర్వాత కేసును కొట్టివేస్తూ కోర్టు గురువారం తీర్పు వెలువరించింది. కాగా, 11 మంది మహిళల్లో ఇద్దరు అనారోగ్య సమస్యలతో మరణించారు. అప్పటి ప్రభుత్వం నష్ట పరిహారం మంజూరు చేయగా బాధితులు నిరాకరించారు.

Date: 07/04/2023, Edition: Visakhapatnam(Visakhapatnam Main), Page: 5
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# నూతన జేసీగా జాహ్నవి.. సీతంపేటకు కల్పన బదిలీ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారిని బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2018 బ్యాచ్‌కి చెందిన ఈమె నూతన జిల్లాగా ఏర్పడిన నేపథ్యంలో గతేడాది ఏప్రిల్ 4న జేసీగా బాధ్యతలు చేపట్టారు. కొద్దికాలమే ఆమె ఇక్కడ ఉన్నా జిల్లాపై ముద్ర చూపారు. భూ రీసర్వేపై ఈమె ప్రత్యేక దృష్టి సారించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపిన సిబ్బందిపై వేటు వేశారు. పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారిని సరెండర్ చేశారు. సిబ్బంది మెరుగైన పనితీరు కనిపించేలా పర్యవేక్షిస్తూ.. నిర్లక్ష్యం చూపే వారిపై చర్యలు తీసుకోడానికి వెనకాడేవారు కాదు. జేసీ కల్పనాకుమారిని సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా బదిలీ చేశారు.





కల్పనాకుమారి, ఎం.జాహ్నవి

ఈమె స్థానంలో గిరిజనశాఖ సంచాలకులుగా పనిచేస్తున్న ఎం.జాహ్నవిని నియమించారు.

★ ఈపీడీసీఎల్ సీఎండీ సంతోష‌రావును సైతం బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఏపీపీఎస్‌సీ ఉప కార్యదర్శిగా ఉన్న పృథ్వీరాజ్‌ని సీఎండీగా నియమించారు.

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణను సర్వే సెటిల్‌మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్సు కమిషనరేట్‌లో అదనపు సంచాలకులు (ఏడీ)గా బదిలీ చేశారు.

విశాఖపట్నం, న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ పి.రాజాబాబును కృష్ణా జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఆయన స్థానంలో కడప సంయుక్త కలెక్టర్ సాయికాంత్ వర్మను నియమించింది.

Date : 07/04/2 PATNAM
RURAL ) PageN

ఈనాడు
epaper.eenadu.net

# రామకుప్పం ఎస్సైపై విచారణ

## అధికార పార్టీ నేతల ఒత్తిడితో నిందితుణ్ని వదిలేయడమే కారణం!

ఈనాడు డిజిటల్, చిత్తూరు: చిత్తూరు జిల్లా రామకుప్పం మండలంలో నాటుసారా కేసులో అరెస్టు చేసిన నిందితుడిని అదేరోజు రిమాండ్‌కు పంపించని ఘటనపై.. స్థానిక ఎస్సై కృష్ణయ్యను జిల్లా ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిణి శ్రీలక్ష్మి గురువారం విచారించారు. విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు.. రామకుప్పం మండలం శివాజీనగర్ తండాకు చెందిన రాజేంద్ర నాయక్‌కు చెందిన పొలంలో నాటుసారా లభించడంతో గత నెల 12న అతడిపై రామకుప్పం స్టేషన్‌లో కేసు నమోదైంది. వైకాపా నాయకుల ఒత్తిడితోనే నిందితుణ్ని పోలీసులు అరెస్టు చేయలేదని స్థానికులు కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం రాజేంద్ర నాయక్‌ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకొచ్చారు. అదే రోజు అతడి బంధువు ఒకరు మరణించారని చివరిచూపు చూసేందుకు అనుమతించాలని బంధువులు కోరడంతో ఎస్సై అంగీకరించి వారి వెంట పంపారు. సాయంత్రమైనా స్టేషన్‌కు చేరకపోవడంతో అతడి సంబంధీకులను పోలీసులు సంప్రదించగా.. అతడిని రాణాకు పంపబోమని చెప్పారు. నిందితుణ్ని వదిలేయడం వెనుక అధికార పార్టీ నాయకుల పాత్ర ఉందని మరోసారి ఉన్నతాధికారులకు పలుపురు ఫిర్యాదు చేయడంతో గురువారం ఉదయం రాజేంద్రను న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో నాటుసారా కేసులో పట్టుబడిన వ్యక్తిని ఏ విధంగా వదిలేశారని అతడి వ్యతిరేక వర్గీయులు ప్రశ్నించడంతో విచారణాధికారిగా ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిణి శ్రీలక్ష్మిని నియమిస్తూ ఎస్పీ రిశాంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

Date : 07/04/2023 EditionName : ANDHRA
PRADESH( VISAKHAPATNAM RURAL ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# పింఛను సొమ్ముతో ఉడాయించిన వాలంటీరు

చింతపల్లి, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతపల్లి మండలం చౌడుపల్లి-2 సచివాలయం పరిధిలో ఒక వాలంటీరు పింఛనును అరకొరగా పంపిణీ చేసి మిగిలిన సొమ్ముతో ఉడాయించాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వాంగెడ్డ కొత్తూరు గ్రామానికి చెందిన వాలంటీరు కించె బాలకృష్ణ తన పరిధిలో 26 మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉంది. దీనికి సంబంధించిన రూ. 66,250ను సచివాలయ సంక్షేమ సహాయకుడు తిరుపతిరావు బ్యాంకు నుంచి డ్రా చేసి వాలంటీరుకు అందజేశారు. పింఛను సొమ్మును 13 మందికి ఇచ్చి మిగిలిన వారికి పంపిణీ చేయలేదు. మిగిలిన సొమ్ము రూ. 30,250తో పరారయ్యాడు. నాలుగో తేదీ నుంచి ఆ వాలంటీరు కనిపించకపోవడంతో సచివాలయ సంక్షేమ సహాయకుడు ఎంపీడీఓ సీతయ్యకు సమాచారం అందించారు. దీనిపై ఎంపీడీఓను వివరణ కోరగా ప్రభుత్వం ఈనెల 8వ తేదీ వరకు పింఛన్ల పంపిణీకి గడువు ఇచ్చిందన్నారు. వాలంటీరు కుటుంబ సభ్యులు పింఛను సొమ్మును శుక్రవారం నాటికల్లా తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు.

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH ( VISAKHAPATNAM RURAL ) PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# విధుల్లో ఉండగా డ్యాన్స్.. ఎస్సై సస్పెన్షన్

డ్యూటీలో ఉండగా గుడి దగ్గర డ్యాన్స్ చేసిన ఓ సబ్ ఇన్‌స్పెక్టర్‌పై సస్పెన్షన్ వేటు పడింది. కేరళలోని ఇడుక్కి జిల్లాలో ఈ ఘటన జరిగింది. బుధవారం శాంతన్‌పార పోలీస్ స్టేషన్ పరిధిలో.. పూపార మరియమ్మన్ దేవత జాతర జరిగింది. స్థానిక ఎస్‌ఐ కేపీ శాజీ తన బృందంతో కలిసి జాతర బందోబస్తులో విధులు నిర్వర్తిస్తున్నారు. అదే సమయంలో భక్తులు పాటను ప్లే చేశారు. ఆ పాట విన్న ఎస్‌ఐ కేపీ శాజా.. దేవత ముందు డ్యాన్స్ చేశారు. ఆయన నృత్యాన్ని మిగతా పోలీసులతోపాటు భక్తులు తొలుత ఆసక్తిగా తిలకించారు. కాసేపటికి స్థానికులు వచ్చి ఎస్‌ఐని అడ్డుకున్నారు. అక్కడి నుంచి పక్కకు తీసుకెళ్లారు. డ్యూటీలో ఉండగా ఇలా గుడి ముందు సబ్ ఇన్‌స్పెక్టర్ డ్యాన్స్ చేసిన విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. వారు ఈ ఘటనను తీవ్రంగా పరిగణించారు. సబ్ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండు చేశారు. ఎస్ డ్యాన్స్ వీడియో సోషల్ మీడియాలో వైరలైంది.

ఈనాడు
epaper.eenadu.net

# డ్రగ్స్ ముఠా నెట్‌వర్క్‌ను ఛేదించిన ఎన్‌సీబీ

దిల్లీ: అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా నెట్‌వర్క్‌ను నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) ఛేదించింది. డార్క్‌నెట్, క్రిప్టోకరెన్సీ, డిజిటల్ మీడియా, యూపీఐ, నకిలీ కేవైసీ పత్రాలు, పోస్టల్, కొరియర్ సేవల ద్వారా ఈ ముఠా తమ కార్యకలాపాలు కొనసాగిస్తోందని ఈ కేసుతో సంబంధమున్న వర్గాలు వెల్లడించాయి. ఆ వివరాల ప్రకారం.. ఈ ముఠా సభ్యులకు అమెరికా, నెదర్లాండ్స్, కెనడా దేశాలతో పాటు భారత్‌లోని పశ్చిమ బెంగాల్, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్ర, రాజస్థాన్, హరియాణా, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, అస్సాం రాష్ట్రాల డ్రగ్స్ వ్యాపారులతో సంబంధాలున్నాయి. కేంద్రహోంమంత్రి అమిత్ షా పర్యవేక్షణలో 2021-22లో 11 నెలల పాటు ఈ సుదీర్ఘ ఆపరేషన్ సాగింది. ఇందులో భాగంగా ఎన్‌సీబీ 47 కేసులను నమోదు చేసి, 40 మందిని అదుపులోకి తీసుకుంది. పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలను, ఆయుధాలను, నగదును స్వాధీనం చేసుకుంది. రెండు హెరాయిన్ శుద్ధి కర్మాగారాలను నాశనం చేసింది. ఈ ముఠా నిర్వహించే హవాలా రాకెట్‌ను గుర్తించి, దానితో సంబంధమున్న పలు ఆస్తులను, బ్యాంకు ఖాతాలను, రూ.కోట్ల విలువైన ఇతర ఆస్తులను స్తంభింపజేసింది.

Date : 07/04/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM RURAL ) PageNo :

ABN ఆంధ్రజ్యోతి

## ఆన్‌లైన్ గేమింగ్..

# బెట్టింగ్ ఉంటే నిషేధమే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: ఆన్‌లైన్ గేమింగ్‌ల పేరుతో బెట్టింగ్‌లు నిర్వహిస్తూ.. నెటిజన్ల నట్టేట ముంచుతున్న కంపెనీలపై కొరడా ఝుళిపించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఆన్‌లైన్ గేమింగ్‌లో బెట్టింగ్ పేరుతో డబ్బు చెల్లింపులు నిషేధమని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐటీ నిబంధనలు-2021కి చేసిన సవరణలను ఆమోదించింది. గురువారం కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఆ వివరాలను విలేకరులకు వెల్లడించారు. "ఐటీ నిబంధనల్లో ఆన్‌లైన్ గేమింగ్‌లో నగదు లావాదేవీలు చట్టబద్ధమే. కానీ, ఆ నగదు బెట్టింగ్ ప్రిడిక్షన్ కోసం ఉద్దేశించినదై ఉండకూడదు. అలాంటి గేమింగ్‌ను తాజా నిబంధనలు నిషేధిస్తాయి" అని ఆయన వివరించారు. ఆన్‌లైన్ గేమింగ్‌లను ఆమోదించేందుకు తొలుత మూడు స్వీయ నియంత్రణ సంస్థ(ఎస్‌ఆర్‌వో)లను నోటిఫై చేస్తామన్నారు. "ఎస్‌ఆర్‌వోల్లో కనీసం ఒక విద్యావంతుడు ఉండాలి. ఒక సైకాలజిస్టు లేదా మానసిక వైద్య నిపుణుడు ఉండాలి. బాలల భద్రత కోసం పనిచేస్తున్న సంస్థకు చెందిన ఒక సభ్యుడు, ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ నుంచి ఒక ప్రతినిధి ఇలా.. పలు రంగాలకు చెందిన వారు సభ్యులుగా ఉంటారు. ఏదైనా ఒక ఆన్‌లైన్ గేమింగ్‌ను ఆమోదించాలా? వద్దా? అనేదాన్ని ఈ సంస్థలు నిర్ణయిస్తాయి. బెట్టింగ్/పందేలు ఉండే గేమ్స్‌ను ఈ సంస్థలు ఆమోదించబోవు. ఎస్‌ఆర్‌వోలు నిబంధనలను పాటించకపోతే.. వాటిని డీనోటిఫై చేస్తాం" అని ఆయన వివరించారు. ప్రస్తుత ఐపీఎల్ నేపథ్యంలో కొన్ని యాప్‌లు గెలుపును ప్రిడిక్ట్ చేస్తే రివార్డులు ఇస్తామని ప్రకటించాయి కదా? అని విలేకరులు ప్రశ్నించగా.. అలాంటి యాప్స్/గేమ్స్‌కు కూడా ఆమోదం ఉండదని రాజీవ్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. "బెట్టింగ్‌తోపాటు.. యూజర్లకు హాని కలిగించే, వారి మానసిక స్థితిపై దుష్ప్రభావాలను చూపే ఆన్‌లైన్ గేమ్‌లను కూడా నిషేధించాం. కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధించాయి. అలాంటి చట్టాలకు తాజా నిబంధనలు అడ్డంకి కాబోవు" అని పేర్కొన్నారు. బెట్టింగ్ లేకుండా.. డబ్బులు చెల్లించి ఆడే ఆన్‌లైన్ గేమ్స్ విషయంలో వినియోగదారుల నుంచి తప్పనిసరిగా కేవైసీని తీసుకోవాలని తాజా నిబంధనల్లో స్పష్టం చేశామన్నారు.

Date: 07/04/2023, Edition: Visakhapatnam, Page: 2
Source : https://epaper.andhrajyothy.com

# rewards for sharing info on drug peddlers

People can share tips by dialling 8712692102; DRDA officials instructed to use the SHG network to keep an eye on ganja consumers

**The Hindu Bureau**
AMALAPURAM

Konaseema district Collector Himanshu Shukla on April 6 (Thursday) announced that people who shared information about drug peddlers in the district would get a reward of ₹50,000.

The Collector also announced a reward of ₹10,000 for sharing tip-offs on ganja consumers. "People can share information about drug peddlers by dialling the phone number 8712692102. The identities of the informants will be kept confidential," the Collector said.

Addressing a meeting organised by the District Coordination Committee on Prevention of Drugs Consumption here, Mr. Shukla appealed to the District Rural Development Authority (DRDA) to use the network of Self Help Groups (SHG) to keep an eye on the consumers of ganja.



Konaseema Collector Himanshu Shukla and SP Ch. Sudheer Kumar Reddy at the District Coordination Committee meeting on prevention of drugs consumption, Amalapuram on Thursday.

**De-addiction Centres**

"Konaseema district has one de-addiction centre at Amalapuram. Plans are afoot to set up similar facilities in every mandal headquarters," said the Collector. The police, education and health departments have been instructed to keep an eye on educational institutes, bus services and hostels.

participating in the meeting, Superintendent of Police Ch. Sudheer Kumar Reddy sought support from all government departments to prevent the transportation, sale and consumption of ganja.

ABN ఆంధ్రజ్యోతి



ఎస్సై శ్రీనివాస్, స్వరూప దంపతులు (ఫైల్)

# సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఎస్సై ఆత్మహత్య!

- కొన్ని గంటల ముందు ఉరివేసుకున్న భార్య
- ఆమె మృతిని తట్టుకోలేకే భర్త బలవన్మరణం
- జనగామ జిల్లా కేంద్రంలో ఘటన
- కుటుంబ కలహాలే ఘటనకు కారణం

జనగామ టౌన్, ఏప్రిల్ 6: కుటుంబ కలహాలు దంపతుల ఆత్మహత్యకు కారణమయ్యాయి. భార్య ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోగా, ఆమె మృతిని తట్టుకోలేక ఎస్సై అయిన భర్త తన సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఈ ఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దపెల్లి జిల్లాలోని గోదావరిఖనికి చెందిన కానర్ల శ్రీనివాస్ (55) జనగామ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్నారు. భార్య స్వరూప (50)తో కలిసి జనగామ వెంకన్నకుంట కాలనీలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. ఈ దంపతులకు కుమారులు రవితేజ, భార్గవ్ ఉన్నారు. మూడునెలల క్రితమే పెద్ద కొడుకు వివాహం జరిగింది. కొన్నాళ్లుగా శ్రీనివాస్, స్వరూప మధ్య ఆర్థికపరమైన అంశాల కారణంగా గొడవ జరుగుతోంది. ఈ క్రమంలో స్వరూప గురువారం తెల్లవారుజామున బాత్‌రూంలో చీరతో ఉరివేసుకుంది. ఉదయం 8 గంటలకు పాలుపోసే వ్యక్తి ఇంటికి వచ్చి ఎంత పిలిచినా ఎవరూ పలకకపోవడంతో ఆయన పక్కనున్న వారిని పిలిచారు. వారు మరో తలుపు నుంచి పిలిచేందుకు వెళ్లగా అక్కడే ఉన్న బాత్రూంలో స్వరూప ఉరి వేసుకుని కనిపించింది. అప్పటికి నిద్రలో ఉన్న ఎస్సై శ్రీనివాస్‌ను లేపి విషయం చెప్పారు. డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ నాగబాబు ఘటన స్థలానికి చేరుకున్నారు.

## సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని..

భార్య చనిపోవడంతో ఎస్సై శ్రీనివాస్ గుండెలవిసేలా రోదించారు. తలను గోడకేసి బాదుకోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. అక్కడున్న వారు పసుపు రాసి సముదాయించారు. ఈ క్రమంలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్న క్రమంలో మీడియాను బయటికి పంపించారు. కాసేపు ఎస్సై శ్రీనివాస్‌తో ఏసీపీ మాట్లాడారు. ఆ సమయంలో ఏసీపీతో ఇద్దరు ఎస్సైలు, వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత భర్త వేణుమాధవ్ ఉన్నారు. అక్కడున్న పోలీసులు వరండాలోకి రాగానే బాత్రూం వెళ్లొస్తానని వేణుమాధవ్‌కు చెప్పి బెడ్‌రూంలో ఉన్న రివాల్వర్‌ను పట్టుకుని ఎస్సై శ్రీనివాస్ బాత్‌రూంలోకి వెళ్లారు. కొన్ని క్షణాల్లోనే తలలో కాల్చుకుని మృతి చెందారు. బుల్లెట్ శబ్దం విన్న పోలీసులు లోపలికి వెళ్లి చూసేసరికి ఎస్సై రక్తపు మడుగులో కనిపించారు. చుట్టుపక్కల ప్రజలు భారీగా ఘటనాస్థలానికి చేరుకున్నారు. భార్యాభర్తల మృతదేహాలను జిల్లా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం జరిపారు.

Date: 07/04/2023, Edition: Visakhapatnam, Page: 14
Source : https://epaper.andhrajyothy.com

# After 16 years, special court acquits accused in Vakapalli gang-rape case

**Investigation Officers failed to prove the accused guilty, the court says, and directs that the nine victims be paid compensation**

The Hindu Bureau
VISAKHAPATNAM

The Judge of XI Additional District and Sessions Judge-cum-Special Court under the SC & ST (PoA) Act, which is hearing the Vakapalli gang-rape case, has acquitted all the 13 accused.

Delivering the verdict here on Thursday, the Judge said that the accused were not found guilty for the offences under IPC Section 376 (2)(g) of Section 3 (2) (v) of the SC and ST (POA) Act of 1989.

The Judge also said that the bail bonds stand cancelled after expiry of appeal time, and the case property, if any, was ordered to be destroyed after the appeal time.

## Action against IO

However, the Judge ordered that Sivananda Reddy, one of the Investigating Officers in the case, be referred to the Apex Committee constituted by the Government of Andhra Pradesh for taking action "for his failure to conduct proper investigation."

The Court held that the acquittal was primarily because of the failure of the two Investigating Officers, including B. Ananda Rao (who is now deceased).

The Judge also said that since the accused were acquitted due to failure of the IOs, the nine victims be entitled for compensation and the District Legal Services Authority was directed to decide the quantum of compensation after due inquiry and pay the same as damages due to their victimisation of sexual assault and other crimes since 2007.

Eleven tribal women belonging to Vakapalli had alleged that the Special Party of the A.P. Police came to their village and raped them on August 20, 2007. The case was being fought by nine of the 11 surviving victims.

After sustained effort by the victims, the Supreme Court, in August 2017, had ordered that the case be heard by a Special Court constituted under the SC & ST (Prevention of Atrocities) Act in Visakhapatnam.

## Landmark judgment: HRF

In a press release, Human Rights Forum (HRF) members said it was a landmark judgment and a major victory for the women of Vakapalli as they stood steadfast in their demand for justice.

Despite being illiterate in more ways than one, they never gave up their struggle, bravely faced humiliation, subjected themselves to strenuous cross examination in a language that was alien to them, and patiently waited for justice all these years, said Mr. V.S. Krishna of the HRF.

# 15 years on, 13 cops acquitted in Vakapalli 'gang rape' case

## Special SC/ST Court Blames Shoddy Probe

**Nalla.Babu**
@timesgroup.com

**Visakhapatnam:** Shoddy work by investigation officers has led to the acquittal of all 13 policemen who were accused of gang raping 11 tribal women at gunpoint in 2007 in Andhra Pradesh's G Madugula mandal. The policemen were combing the forests of Vakapalli village as part of anti-Naxal operations on August 20, 2007 when the alleged gang rapes took place, sparking nationwide outrage.

While acquitting the policemen, a special SC/ST court at Visakhapatnam recommended action against the investigation officer and ordered that compensation be paid to the women, who belonged to Kondhs community, recognised as "particularly vulnerable tribal group". Two of the 11 women died during what is one of the longest trials against policemen in Andhra Pradesh.

Although the rapes were reported in 2007, the trial did not begin till 2018.

▶Continued on P3

### CASE TIMELINE

**August 20, 2007** | A special team of **21** policemen, on combing operation in Vakapalli village under G Madugula mandal of ASR district (erstwhile Visakha district), accused of raping **11 tribal women**

- Paderu police register a case for offences under various sections of **SC/ST Act, 1989**
- Vizag police conduct investigation, file report stating there were no injury marks on the victims and they were unable to identify the accused cops
- Victims file protest petition against Vizag police before Paderu magistrate stating rape was committed at gunpoint
- AP high court orders CID probe into the case



**April 2012** | High court orders trial against **13** policemen, quash charges against 8

**August 2012** | **13** policemen move Supreme Court

**September 2017** | **SC** orders trial to be expedited and conclude within **6 months**

- Two of the **11 victims** died due to ill health before trial started

**December 2018** | A team of government doctors conduct potency test on **13 accused** police personnel

**February 2019** | Special **SC/ST** court in Vizag starts hearing of the case, before all proceedings stop due to **Covid-19**

**March 2022** | Trial commences, special court examines over **40 witnesses**

**April 6, 2023** | Over **15 years** after the alleged gang rape, court acquits all **13 police personnel**

# Accused had all along claimed women lodged false complaint

▶ From P 1

The women had to approach Andhra Pradesh high court and later the Supreme Court to ensure that the trial begins.

The special court said the police also did not produce documents the judge sought. The judge directed that M Sivananda Reddy (an inspector who has since retired), who was one of the investigating officers in the case, be referred to the state's apex committee for taking action. The state had constituted the committee headed by the home secretary to monitor failure by investigation officers rape cases

The court also said that another investigation officer, B Ananda Rao, failed to do prompt and proper investigation, but did not seek any action against him as he has since passed away.

The accused had all along denied their involvement in the crime, alleging that the women had lodged a false complaint under the influence of Maoists. The women in their complaint alleged that they were gang raped by 21 personnel of the APSP, but eight of them were earlier found not guilty.

After human rights groups took up the cause, the Paderu police registered a case. Visakhapatnam district police initially filed a report before the magistrate stating that there were no injuries on the women and that they were unable to identify the men, who had allegedly raped them. The police concluded that the charge was without evidence and that the case be closed.

The women then filed a protest petition before the Paderu magistrate stating that the rape was committed at gun point. On a petition filed by AP Girijan Samakhya for a fair and impartial investigation, the Andhra Pradesh high court ordered a CID investigation.

The accused policemen then obtained a stay on further proceedings. The case was initially taken up by prominent human rights advocate K Balagopal before his demise in 2009. In April 2012, the high court ordered that the trial should commence against 13 policemen and allowed the quash petition of eight other policemen.

In August 2012, the accused moved the Supreme Court to have the case quashed. In September 2017, the apex court ordered that the trial in Vakapalli case be expedited and concluded within six months after which it was heard by the special court.

Since the accused were acquitted due to failure in investigation, the court asked the District Legal Services Authority to decide the quantum of compensation to the women. "The judgment is a major victory for the women of Vakapalli. They stood steadfast in their demand for justice. Despite being illiterate in more ways than one, they never gave up their struggle," said Y Rajesh of Human Rights Forum, which had stood for the cause of the women.

శుభోదయం